# అవినీతి కౌన్సిలర్లు పార్టీ మారితే సుద్దపూసలవుతారా..!?

- డబ్బుల కోసమే అవిశ్వాస తీర్మానం -మున్సిపల్ కౌన్సిలర్ల తీరు సిగ్గు చేటు
- బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్




కొత్తగూడెం, ఫిబ్రవరి17(కెరటం ప్రతినిధి)

గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములు కబ్జాలకు,లక్షల రూపాయల అవినీతికి పాల్పడిన కౌన్సిలర్లు,వారి భర్తలు పార్టీ మారితే సుద్దపూసల వుతారా అని బహూజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రశ్నించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి వెళ్లి తమ స్వప్రయోజనాల కోసం పాకులాడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి వారి వల్ల అభివృద్ధి జరగదని అన్నారు.కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈ సంస్కృతి రోజురోజుకు పెరిగిపోతుం దని ఆవేదన వ్యక్తం చేశారు.కౌన్సిలర్లు వార్డుల వారిగా అభివృద్ధి చేయాల్సింది పోయి గోవా, హైదరాబాద్, విశాఖ పట్నం లాంటి ప్రాంతాలకు విహారయాత్రలకు వెళుతూ వారికి వారే ఒక రేటును ఫిక్స్ చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు, ప్రజా జీవితంలో నిస్వార్థ సేవలు చేసేవారు రోజురోజుకీ కనుమరుగైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిస్సిగ్గుగా పార్టీలు మారుతున్న వారి చరిత్రను ప్రజల ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. సంవత్సరకాలం లేని చైర్ పర్సన్ పదవి కోసం అవిశ్వాస తీర్మానం అనే వీధి నాటకానికి తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నాటకంలో ప్రతి ఒక్కరు అవార్డులు పండించేంత నటనను ప్రదర్శిస్తూ నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు రిక్తహస్తం చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.భవిష్యత్ తరాల కోసం, ఎన్నుకున్న ప్రజలకు జవాబుదారి తనంగా అభివృద్ధి చేయాల్సింది పోయి కేవలం డబ్బే పరమావధిగా అధికార పార్టీ నాయకుల మోచేతి నీళ్లు తాగుతున్నారని ఆరోపించారు.భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో అయినా ఇలాంటి వారికి గుణపాఠం చెప్పే విధంగా బీఎస్పీ పార్టీ పూర్తిస్థాయి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. మున్సిపల్ కౌన్సిలర్ల తీరు ఊసరవెల్లి కూడా సిగ్గు పడేలా ఉందని,చైర్ పర్సన్ అవిశ్వాస విషయంలో చేతులు మారుతున్న లక్షల రూపాయల వ్యవహారంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి,అసెంబ్లీ ఇంచార్జ్ నాగుల రవికుమార్,అసెంబ్లీ అధ్యక్షుడు చేనిగరపు నిరంజన్ కుమార్,సందెల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా ముగిసిన ఖేలో భద్రాద్రి



కొత్తగూడెం, ఫిబ్రవరి17(కెరటం ప్రతినిధి)

నిత్యం విధి నిర్వహణలో ఉంటూ మానసికంగా, శారీరకంగా అనేక ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న ప్రభుత్వ ఉద్యోగుల్లో ఉల్లాసాన్ని,ఉత్సాహాన్ని నింపడమే లక్ష్యంగా ఖేలో భద్రాద్రి పేరుతో క్రీడా పోటీలు నిర్వహించినట్లు టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు అమరనేని రామారావు, కంచర్ల భార్గవ చైతన్య అన్నారు. శనివారం స్థానిక ప్రకాశం స్టేడియంలో మూడు రోజుల పాటు జరిగిన క్రీడల ముగింపు కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా పంపిణీ చేయడంలో అనేక ఒత్తిళ్లు, ఇబ్బందులు ఎదురైనా అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తి ముఖ్యమని ఉద్బోదించారు. అన్నీ విభాగాలు, శాఖలకు చెందిన గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు సిబ్బంది ఎంతో ఉత్సహంగా ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. తొలిసారి నిర్వహించిన ఈ క్రీడల్లో ఏమైనా లోటుపాట్లు ఉంటే మన్నించాలని భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా నిర్వహించేందుకు ఈ అనుభవం ఉపయోగ పడుతుందని అశాభావం వ్యక్తం చేశారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి టి సీతారం, టిఎన్జివో జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి జి వీరబాబు, జె సోమయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు సిహెచ్ రామనర్సయ్య, పి ప్రకాష్, ఎస్కె జానిమియ, జి రమేష్, ఎం విజయలక్ష్మి, జి ఉషారాణి, ఎం కళ్యాణి, అన్ని తాలుకాల అధ్యక్ష కార్యదర్శులు, శాఖాపరమైన ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీలను తనిఖీ చేసిన సీడీపీవో



కొత్తగూడెం, ఫిబ్రవరి17(కెరటం ప్రతినిధి)

పాల్వంచ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల 1, 2, రేగళ్ల తండా అంగన్వాడి కేంద్రాలను సీడీపీవో కనకదుర్గ సందర్శించారు. దీనిలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలోని స్టాకు రికార్డ్స్ చూసి అంగన్వాడి కేంద్రంలోని ప్రీస్కూల్ పిల్లలతో ప్రీస్కూల్ కార్యక్రమాలు సిలబస్ ప్రకారం చెప్పటం చూసి అంగన్వాడి టీచర్‌ని అభినందించారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే స్టాకు పరిశీలించి అంగన్వాడీ కేంద్రాలకు సప్లై చేసే స్టాకు నాణ్యత ఉంటేనే అంగన్వాడీ టీచర్లు తీసుకోవాలని నాణ్యత లేకపోతే తిరస్కరించాలని, అంగన్వాడి కేంద్రాలలో లబ్ధిదారులు హాజరు శాతం పెంచుకోవాలని, అంగన్వాడీ కేంద్రంలోని అంగన్వాడి టీచర్లు వేస్ట్ మెటీరియల్‌తో తయారుచేసిన ప్లే మెటీరియల్ చూసి చిన్నారులతో అక్షరాలు, సంఖ్యలు, జంతువులు, పక్షులు పేర్లు ప్లే మెటీరియల్ చూపిస్తూ అడిగారు. గర్భిణీలకు, బాలింత లకు, పిల్లలకు పౌష్టికాహారం, సక్రమంగా అందించాలని, అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించాలనీ, అంగన్వాడి టీచర్లకు సీడీపీవో కనకదుర్గ సూచించారు. అన్వాడి టీచర్లు మొబైల్లో వేసిన లబ్ధిదారుల హాజరు పరిశీలించారు. ఈ సందర్శనలలో సూపర్వైజర్ అశోక్ కుమారి తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా ఐఎన్‌టియూసి ప్రెసిడెంట్‌ను సత్కరించిన ఎండి రజాక్

కొత్తగూడెం, ఫిబ్రవరి17(కెరటం ప్రతినిధి)

ఆల్ ఇండియా ఐఎన్టియుసి ప్రెసిడెంట్ డా జి.సంజీవరెడ్డిని సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని వారి స్వగృహం నందు ఐఎన్‌టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మర్యాదపూర్వకంగా కలిశారు. సంజీవ రెడ్డి దశ దిశ నిర్దేశం చేస్తూ భవిష్యత్తులో యూనియన్‌ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని, ఉద్యోగుల శ్రేయస్సు కోరుతూ వారికి సహాయ సహకారాలు అందించాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయాణించాలని తెలిపారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ ఐఎన్టిఈసి, కాంగ్రెస్ బలోపేతం చేస్తానని శక్తి వంచన లేకుండా కృషిచేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. సంజీవ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యజిత్ రెడ్డి, సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ జే.వెంకటేశ్వర్లు, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, ఐఎన్టియుసి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

